విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల టౌన్, జనవరి 6 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సూచించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన చైతన్య విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ మాట్లాడుతూ ఇటీవల కేరళ రాష్ట్రంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు దీక్షిత్, హిమోక్షన్, కౌశిక్, హర్షిత్, శివమణి, హిమేశ్, చరణ్, హర్షిత్ కాంస్య పతకాలు, కృష్ణ చైతన్య యూటిమెన్‌లో రజత పతకాన్ని సాధించినట్లు తెలిపారు. పాఠశాల డీన్ శ్రీనివాస్, సీ బ్యాచ్ ఇన్‌చార్జి వంశీకృష్ణ, పీ ఈటీలు వంశీ, కిశోర్, అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

రాయికల్, జనవరి 6 : రాయికల్ మండలంలో వివిధ కారణాలతో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మైతాపూర్‌కు చెందిన మాజీ ఎంపీపీ గంగారెడ్డి తల్లి, ఉపసర్పంచ్ శేఖర్ వదిన సుజాత, బీఆర్ఎస్ గ్రామ కార్యకర్త ఇక్రమొద్దీన్, ఉప్పుమడుగుకు చెందిన కూనమల్ల గంగారాం భార్య మరణించగా భాదిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచులు అజారొద్దీన్, ముత్తయ్య, ఏఎం సీ మాజీ చైర్మన్ రాజిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఉన్నారు.

జగిత్యాల రూరల్, జనవరి 6: అంతర్గాంకు చెందిన మహంకాళి పోషయ్య ఎస్ఆర్ఎస్పీ కెనాల్లో పడి మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించారు. సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ భూపెల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ శేఖర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు స్వామిరెడ్డి పాల్గొన్నారు.

## గ్రూప్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, జనవరి 6: కరీంగర్ బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్ 1,2,34 శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయిబా బా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగులు ఈ నెల 8 నుంచి 20 వరకు bcstudycircle.cgg. gov.in ద్వారా డిగ్రీ సర్టిఫికెట్, కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, పాస్ ఫొటోలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-319319
WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All
LOST
★Neha W/o. Syed Maqsood Ahed H.No. 6-5-73, Vidyanagar, Sircilla Town, Rajanna Sircilla Dist. T.S. My possport No. K3613777 Lost Traveling Vidyanagar to Busstand by Auto any one find call me : 7794079640
NTK-317618
OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All
CHANGE OF NAME
★I, PADALA RAMADEVI, R/o. H.No. 1-2-477, Prakasham Road, Korutla, Jagityal District, TS. I have Changed after Marriage My Name as VESHALA LATHA, W/o. Veshala Murali.
NT-319320
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

జగిత్యాల, జనవరి 6 : ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో శనివారం ఎస్‌టీయూ నాయకులు హరికిరణ్, శంకర్, రవీందర్‌తో కలిసి క్యాలెండర్‌ను అవిష్కరించారు.

### టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్, జనవరి 6: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ టేబుల్ క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిమల్ల చిట్టిబాబు, జిల్లా అధ్యక్షుడు నకుమల్ల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు రమేశ్, గంగాధర్, శశిధర్, లక్ష్మీనారాయణ, మురళి, శ్రీనివాస్, శ్రీధర్, శంకర్ పాల్గొన్నారు.

### 8న ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి,జనవరి 6: ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన వారిచే ఈ నెల 8 ధర్మపురిలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాయిని సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలనో తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకునేవారు తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు వెంట తీసుకొని పట్టణంలోని కమలాపూర్ రోడ్డు వైపు గల ఎస్‌హెచ్ గార్డెన్స్‌కు ఉదయం 9 గంటలకు రావాలన్నారు.

### బీమా చెక్కు అందజేత

ధర్మపురి,జనవరి 6: ధర్మపురికి చెందిన గాయత్రి బ్యాంకు ఖాతాదారుడైన కట్కం శ్రీనివాస్ గతేడాది ప్రమాదవశాత్తు మృతి చెందాడు. శనివారం శ్రీనివాస్ భార్య గంగాజలకు ప్రమాదబీమా రూ.లక్ష చెక్కును మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, బ్యాంకు మేనేజర్ వొజ్జల మోహన్ తదితరులు అందజేశారు.

### హుండీ లెక్కింపు

కోరుట్ల, జనవరి 6: పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో శనివారం ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా దేవాదాయ శాఖ పర్యవేక్షకుడు రవికిషన్ సమక్షంలో ఆలయ హుండీలను లెక్కించగా రూ. 5, 37, 809 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అనూష తెలిపారు.

### విద్యుత్ సరఫరాలో అంతరాయం

మారుతీనగర్, జనవరి 6 : మెట్‌పల్లి పట్టణంలో విద్యుత్ అభివృద్ధి పనుల సందర్భంగా ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అయ్యప్ప ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో అధికారి రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### వృద్ధురాలి ఆత్మహత్య

కోరుట్ల రూరల్, జనవరి 6: ఎఖీన్‌పూర్‌కు చెందిన ఒల్లెం మల్లు (78) ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు శనివారం తెలిపారు. మల్లు కొద్ది రోజులుగా కడుపునొప్పి, నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది. మందులు వాడినా వ్యాధి తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం అర్ధరాత్రి ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సందేహాలను నివృత్తి చేయాలి

- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత
- 'ప్రజాపాలన'లో సమస్యలపై సమీక్ష

దరఖాస్తు చూపిస్తూ మాట్లాడుతున్న దావ వసంత

జగిత్యాల, జనవరి 6 : అభయహస్తం దరఖాస్తుల్లో నెలకొన్న ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో దావ వసంత అధ్యక్షతన ఎంపీడీవోలతో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాపాలనలో ప్రజలకు ఉన్న సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం కార్యక్రమంలో నెలకొన్న ఆందోళనపై ప్రజలకు స్పష్టతనివ్వాలాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన, గత ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటి ఫలాలను ప్రజలకు అందించడంలో చేసిన సమష్టి కృషి రాష్ట్రంలోనే జిల్లాకు నంబర్ వన్ స్థానాన్ని దక్కేలా చేసిందన్నారు. నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న అభయహస్తం(ప్రజాపాలన ) కేవలం దరఖాస్తులకే ప్రక్రియ పరిమితం చేయకుండా, చివరి లబ్ధిదారుల వరకు ఫలాలు అందేలా చూడాలసిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. అభయహస్తం దరఖాస్తు ఫారమ్‌లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతా నంబర్ అడగక పోవడంపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. రేషన్‌కార్డు లేని వారికి దరఖాస్తు ఫారంలో నంబర్ నమోదు చేసే అవకాశం లేదని, ఈ అంశం పై కూడా ప్రభుత్వం నుంచి స్పష్టత ఇవ్వాలని కోరారు. రైతుబంధు వస్తున్న రైతులకు దరఖాస్తు అవసరమా? లేదా అనే విషయాన్ని కూడా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కౌలు రైతుల గుర్తింపు మార్గదర్శకాలు, రేషన్ కార్డుల దరఖాస్తు, కరెంట్ బిల్లుల మాఫీ, కొత్త, పాత పెన్షన్‌పై మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, జడ్పీ సీఈవో రఘువరన్, డీఆర్‌డీఏ పీడీ నరేశ్, డీపీవో దేవరాజం ఉన్నారు.

### సిటిజెన్స్ సమాజానికి మార్గదర్శకులు

జగిత్యాల, జనవరి 6 : సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత-సురేశ్ అన్నారు. శనివారం జడ్పీ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ల రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులు విజయ్, యాకూబ్, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శి అశోక్ రావు, కోశాధికారి ప్రకాశ్, సీనియర్ సిటిజెన్స్ పట్టణాధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది సతీశ్‌రాజు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చలాన్ల చెల్లింపుపై ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 6 : ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై విధించిన చలాన్ల చెల్లింపుపై ప్రభుత్వ రాయితీని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చలాన్ల చెల్లింపునకు జిల్లా వ్యా ప్తంగా ఇప్పటి వరకు 1,03, 202 చలాన్లను వాహనదారులు చెల్లించారని, ఇంకా 3,40 ,860 చలాన్లు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 10లోగా https:// echallan. tspo lice.gov. in/public view వెబ్ సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా చలాన్లు చెల్లించాలని తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే

మెట్‌పల్లి,జనవరి 6:కోరుట్ల శాసనసభ్యుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్- దీప్తి దంపతులు వారి కుమారుడు ఆరుస్ శనివారం తిరుమల తిరుపతి దేవస్థానంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో, పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## రైతు బంధు నిధులు విడుదల చేయాలి

మల్యాల: వరుదకాలువలో నీటి ఎద్దడిని పరిశీలిస్తున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల, జనవరి 6 : రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. శనివారం మల్యాల మండల నాయకులతో కలసి వరుదకాలువను పరిశీలించి మాట్లాడారు. రైతుబంధు వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సుభాన్, సర్పంచులు ఫోరం మండలాధ్యక్షుడు సుదర్శన్, కోఆప్షన్ సభ్యుడు అజహర్, సహకార సంఘాల అధ్యక్షులు రాంలింగారెడ్డి, సాగర్ రావు, మధుసూదన్‌రావు, సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

- జిల్లాలో 3,60,923 ప్రజాపాలన దరఖాస్తులు

జగిత్యాల, జనవరి 6 : జిల్లాలో ప్రజాపాలన సజావుగా ముగిసిందని కలెక్టర్ యాస్మిన్ భాషా తెలిపారు. చివరి రోజు శనివారం 15 గ్రామ పంచాయతీల్లో 31,533, మున్సిపల్ వార్డుల్లో 4,770 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా చివరి రోజు 36,303 వచ్చాయని వెల్లడించారు.

ఇబ్రహీంపట్నం, జనవరి 6 : ప్రజాపాలన గ్రామసభలు మండలంలోని 17 గ్రామాల్లో శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభు మాట్లాడుతూ 17 గ్రామాల నుంచి 13,633 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.

సారంగాపూర్, జనవరి 6: ప్రభుత్వ ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మసర్తి రమేశ్ అన్నారు. శనివారం బీర్‌పూర్ మండలం తుంగూర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రావు, కోఆప్షన్ సభ్యురాలు బీబా, బీర్‌పూర్ ఎంపీవో రామకృష్ణరాజు, ఆర్ఐ శ్రీనివాస్, సర్పంచ్ శ్రీమతిజితేందర్ యాదవ్ పాల్గొన్నారు.

మల్లాపూర్, జనవరి 6: నడికుడ, చిట్టాపూర్ గ్రామాల్లో ఎంపీడీవో రాజశ్రీనివాస్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. ఆన్‌లైన్ ప్రక్రియను డీఎల్‌పీవో శ్రీనివాస్ పరిశీలించారు. తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీవో జగదీశ్, సర్పంచులు రుక్మ, సాయికుమార్, ఎంపీటీసీలు రాంరెడ్డి, లక్ష్మి ఉన్నారు.

## ఎడారి దేశంలో విగత జీవిగా

- సౌదీలో ధమ్మన్నపేట వాసి మృతి
- పని ప్రదేశంలో రెండు నెలల క్రితం పక్షవాతం
- పట్టించుకోని కంపెనీ.. ఇంటికి వచ్చేందుకు విమానంలోకి అనుమతివ్వని అధికారులు
- తన రూంలోనే నరకం
- పరిస్థితి విషమించి ఈ నెల 4న మృతి

ధర్మపురిరూరల్, జనవరి 6: బతుకుదెరువు కోసం పొట్టచేతపట్టుకొని ఊరుకాని ఊరు పోయి కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న వ్యక్తి పక్షవాతం వచ్చి.. ఇంటికి రాలేక.. అక్కడ ఉండలేక మృత్యు ఒడికి చేరిన ఘటన ధమ్మన్నపేటలో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.. ధర్మపురి మండలం ధమ్మన్నపేటకు చెందిన పులి శెట్టి రాజిరెడ్డి (55) ఉపాధి కోసం పదకొండు ఏండ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లాడు. బలుదియా కంపనీలో కూలీగా పనికి కుదిరి ప్రతి రెండేండ్లకు ఒకసారి ఇంటికి వస్తూ పోతున్నాడు. రెండేళ్ల క్రితం స్వగ్రామానికి వచ్చి వెళ్లాడు. అయితే రెండు నెలల కిత్రం రాజిరెడ్డికి పనిప్రదేశంలోనే పక్షవాతం వచ్చి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. పనిచేస్తున్న కంపనీ పట్టించుకోకపోవడంతో సహచరుల సాయంతో స్వదేశానికి రావడానికి ప్రయత్నించాడు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న రాజిరెడ్డిని విమానం ఎక్కేందుకు అక్కడి విమానాశ్రయ అధికారులు నిరాకరించారు. దీంతో రెండు నెలల పాటు గదిలోనే ఉండి నిత్యనరకం అనుభవించాడు. ఈ నెల 4న మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. రాజిరెడ్డికి భార్య, ఇద్దరు కూతుర్లు, కొడుకు ఉన్నారు. ఇద్దరు కూతుళ్లకు వివాహం జరిపించాడు. రాజిరెడ్డి మృతి వార్తతో కుటుంబం కన్నీరుమున్నీరవుతున్నది. మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి రప్పించాలని కోరుతున్నది. కాగా, మృతదేహాన్ని స్వదేశానికి రప్పించాలని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ షేక్‌చాంద్‌పాషా విదేశీ వ్యవహారాల శాఖకు లేఖ రాసినట్లు పేర్కొన్నాడు.

## ఇంటింటికీ రాములోరి అక్షింతలు

జగిత్యాల, జనవరి 6 : జిల్లా కేంద్రంలోని అష్టలక్ష్మి గుడి నుంచి సత్యసాయి మందిరం వరకు రాములోరి అక్షింతల శోభాయాత్ర నిర్వహించి ఇంటింటా పంపిణీ చేశారు. సత్యసాయి సంస్థ కన్వీనర్ రాజేందర్, మహేందర్, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, విద్యాధర్, సుధాకర్, నాగరాజు, నాగభూషణం, సునీల్, లవకుమార్, మల్లేశం, శివకుమార్ పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్, జనవరి 6 : జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో డాక్టర్ సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో అక్షింతలకు పూజలు నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ బీఎస్‌లతో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈవో రఘువరన్ దంపతులు, న్యాయవాది అశోక్‌కు అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శంకర్, పురుషోత్తం, సుబ్రహ్మణ్యం, అశోక్‌రావు, సిరిసిల్ల శ్రీ నివాస్, సంపూర్ణచారి, రామచంద్రం తదితరులు ఉన్నారు.

మేడిపల్లి, జనవరి 6: భీమారం మండల కేంద్రంతోపాటు మన్నెగూడెం, దేశాయిపేటలో అక్షింతల శోభాయాత్ర వైభవంగా జరిగింది. వైస్ ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచులు అరుణ, స్వప్న, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రవీందర్‌రావు, ఎంపీటీసీ అర్జున్ ఉన్నారు.

## దేశానికి గ్రామాలే పట్టుగొమ్మలు

వల్లంపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, జనవరి 6 : దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వల్లంపల్లిలో రూ. 6 లక్షలతో నిర్మించిన జీపీ భవనం, రూ. 8 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య సంఘ భవనం, వాటర్ ప్లాంట్, పోరుమల్లలో జీపీ భవనం, వాటర్‌ప్లాంట్ గూండ్లపల్లిలో జీపీ భవనం, సీసీ కెమెరాలు, జడ్పీ చైర్‌పర్సన్ వసంత, ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు, ఎంపీపీ ఉమాదేవితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. తన గెలుపునకు సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వెంకటేశం, సర్పంచ్‌లు సమత, తిరుపతిరెడ్డి, సురేశ్, లచ్చానాయక్, సంపత్‌కుమార్, ఎంపీటీసీ మమత, ఉపసర్పంచ్ భూమేశ్, విండో చైర్మన్ రవీందర్‌రావు, ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్, తహసీల్దార్ వసంత, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జగిత్యాల టౌన్, జనవరి 6 : విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చంద్రమోహన్ మోటర్ వాహనాల చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

### న్యాయ విజ్ఞాన సదస్సు

రాయికల్, జనవరి 6 : కిష్టంపేటలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును జగిత్యాల న్యాయమూర్తి జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూపాగోపి, ఉపసర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, రాయికల్ ఎస్ఐ అజయ్, ఏఎస్ఐ దేవేందర్, కోర్ట్ కానిస్టేబుల్ మహేందర్, బ్లూకోల్ట్ కానిస్టేబుల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 6 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. సీసీఎస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో జగిత్యాల కొత్తవాడ జడ్పీ హైస్కూల్లో మత్తు పదార్థాలు, వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.

### అటవీ శాఖాధికారుల తనిఖీలు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 6 సంక్రాంతి నేపథ్యంలో చైనా మాంజా వినియోగాన్ని నిరోధించేందుకు అటవీ శాఖ నిఘా ఆధ్వర్యంలో పట్టణంలోని దుకాణాల్లో శనివారం తనిఖీలు చేశారు. బాసర సర్కిల్ ఓఎస్‌డీ రవీందర్, జగిత్యాల డీఎఫ్ఆర్‌వో అరుణ్‌కుమార్, ఎఫ్ఎస్‌వో రషీద్, హర్షద్ రాజా, కిరణ్, ఫిరోజ్ పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

వెల్గటూర్, జనవరి 6 : ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన పులి ప్రణీక్ రతన్ 67వ ఎస్‌జీఎఫ్ సాఫ్ట్‌బాల్ పీటీలకు ఎంపికైనట్లు జిల్లా వాలీబాల్ అసోసిషన్ కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి తెలిపారు. రతన్ డిసెంబర్ 21 నుంచి 23 వరకు నిర్మల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. రతన్ ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ అసోసియేషన్ తరపున రూ. 5 వేలు, స్పోర్ట్స్ కిట్ అందజేశారు. జాతీయ స్థాయి పోటీలు ఈ నెల 10 నుంచి 15 వరకు రాజస్థాన్‌లో జరగనున్నాయి. ఈ సందర్భంగా ప్రణీక్‌ను సర్పంచ్ జలేందర్‌రెడ్డి, ఎంపీటీసీ బషీర్, సీనియర్ క్రీడాకారులు శ్రీనివాసరెడ్డి, కొమురయ్య, పులి కిరణ్ అభినందించారు.

### వివాహిత ఆత్మహత్య

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 6 : అనారోగ్య కారణాలతో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు జగిత్యాల టౌన్ సీఐ నటేశ్ తెలిపారు. జగిత్యాల హన్మాన్‌వాడకు చెందిన బోగ సౌమ్య(35) కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో చీరతో ఉరేసుకుంది. మృతురాలి తల్లి జమున ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

### క్విజ్ పోటీలు

ఇబ్రహీంపట్నం, జనవరి 6 : మండలంలోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం మండల కేంద్రంలోని ప్ర భుత్వ జూనియర్ కళాశాలలో క్విజ్ పో టీలు నిర్వహించగా సర్పంచ్ లత ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం ఆద ర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలువగా ద్వితీయ స్థానంలో గోదూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు నిలిచారు. మండల కేంద్రానికి చెందిన ఆరాధన మల్టీసర్వీస్ సెంటర్ నిర్వాకుడు అరుణ్‌కుమార్